# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 55 పేజీలు - 6 శనివారం 18 జనవరి 2025


## 'ఎక్స్' వేదికగా మంచు సోదరుల ఫైట్

**తొలి అక్షరం/హైదరాబాద్,17:** సినీనటులు అన్నదమ్ముళ్లు మంచు విష్ణు, మంచు మనోజ్ మధ్య ఎక్స్‌లో మాటల యుద్ధం జరిగింది. తన తండ్రి మంచు మోహన్ బాబు నటించిన రౌడీ సినిమాలోని డైలాగ్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ మంచి విష్ణు పలు వ్యాఖ్యలు చేశాడు. ఈ డైలాగ్ తనకు చాలా ఇష్టమంటూ కామెంట్ చేశాడు. సింహం అవ్వాలని ప్రతి కుక్కకీ ఉంటుందని, వీధిలో మొరగడానికి, అడవిలో గర్జించడానికి ఉన్న తేడా కనీసం వచ్చే జన్మలో అయినా తెలుసుకుంటావ ని ఆశ అని మోహన్ బాబు ఆ సినిమాలో చెప్పిన డైలాగును విష్ణు పోస్ట్ చేశాడు. దీంతో మంచు విష్ణుకు కౌంటర్ ఇస్తూ మంచు మనోజ్ కూడా ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశాడు. కన్నప్పలో రెబల్ స్టార్ కృష్ణం రాజులాగా సింహం అవ్వాలని ప్రతి ఫ్రాడ్ కుక్కకి ఉంటుంది.నువ్వు ఇదే జన్మలో తెలుసుకుంటావు అని అన్నాడు.



## దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు చర్యలు

- జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టి
- భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025' ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 17:** దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టిసారిస్తోందన్నారు. దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్ టాటా, ఒసాము సుజుకీ భారతదేశ ఆటో రంగం వృద్ధికి.. మధ్యతరగతి ప్రజల కలను నెరవేర్చడానికి ఎంతో సహకారం అందించారని అన్నారు. భారత్ పెట్టుబడులకు స్వర్గధామమని.. మొబిలిటీ రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలని చూస్తున్న ప్రతీ పెట్టుబడిదారుడికి భారతదేశం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తుందని అన్నారు. 'భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025'ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. పెరుగుతున్న మధ్యతరగతి, వేగవంతమైన పట్టణీకరణ, సరసమైన వాహనాలు భారతదేశంలో ఆటో రంగాన్ని ముందుకు తీసుకువెళు తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, వీరు వాహనాలను కొనుగోలు చేయాలనుకుంటున్నారని ప్రధాని మోదీ చెప్పారు. ఈవీలను వివరాలు 2లో

## స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం

- సింగపూర్ యూనివర్సిటీతో ఎంఓయూ
- సిఎం రేవంత్ సమక్షంలో కీలక ఒప్పందం

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 17:** నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ శుక్రవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సింగపూర్ ఐటీఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో వివరాలు 2లో

## ఆరు గ్యారెంటీలని.. అర గ్యారెంటీ అమలు


- సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కడిక్కడ నిలదీయండి
- బాకీలు అడిగినట్లుగా కాంగ్రెస్ నేతలను అడగండి
- తులం బంగారం సహా హామీలపై ప్రశ్నించండి
- చేవెళ్లలో ఉప ఎన్నిక రావడం ఖాయం
- హామీలను అమలు చేసేదాకా నిలదీస్తూనే ఉంటా
- షాబాద్ బిఆర్ఎస్ రైతు ధర్నా సభలో కెటిఆర్




## మా మేనిఫెస్టోను కాపీ కొట్టారు

### - బిజెపి సంకల్ప్ పాత్రపై కేజ్రీవాల్ విమర్శలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 17:** అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో 'సంకల్ప్ పాత్ర-1'పై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు గుప్పిం చారు. బీజేపీ ఇచ్చిన హామీలు 'ఆమ్ ఆద్మీ పార్టీ' నుంచి కాపీ కొట్టారని, తమ పార్టీ ఎంచుకున్న మార్గాన్నే వాళ్లు అనుసరించే టప్పుడు ఏమాత్రం విజన్ లేని బీజేపీని ఎందుకు ఎన్నుకోవాలని ఆయన ప్రశ్నించా రు. బీజేపీ 'సంకల్ప పాత్ర'ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శుక్రవారం విడుదల చేశారు. మహిళలకు ప్రతినెలా రూ. 2,500 ఆర్థిక సాయం, గ్యాస్



సిలెండర్లపై రూ. 500 సబ్సిడీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. ఢిల్లీలో ఆప్ సర్కార్ అమలు చేస్తున్న పథకాలన్నింటినీ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. దీనిపై కేజ్రీవాల్ నిశిత విమర్శలు చేశారు. 'కేజ్రీవాల్ తరహాలోనే ఉచితాలు ఇస్తామంటూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఈరోజు ప్రకటించారు. నేను ఒకటే అడుగుతున్నాను. వివరాలు 2లో

## నేరేడ్‌మెట్ పరిధిలో డ్రగ్స్ స్వాధీనం

- నిందితులు రాజస్థాన్‌కు చెందిన వారుగా గుర్తింపు
- రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్ బాబు వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 17:** నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అంతరాష్ట్ర నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి 190 గ్రాముల హెరాయిన్, ద్విచక్రవాహనం, మొబైల్స్ సహా ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ. 23 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. మీడియాకు రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్ బాబు వివరాలు తెలిపారు. వివరాలు 2లో

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- పారదర్శకంగా గ్రామసభల్లో లబ్దిదారుల ఎంపిక
- త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం
- రెవెన్యూ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 17:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర పక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి ,రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో



రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వివరాలు 2లో




## పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

- కొత్త కార్డులను 26 నుంచి ఇవ్వబోతున్నాం
- విపక్షాల దుష్ప్రచారం నమ్మకండి
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

## మను బాకర్, గుకేశ్‌లకు ఖేల్ రత్న పురస్కారాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 17:** జాతీయ క్రీడా పురస్కారాల ప్రదానోత్సవం శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము క్రీడాకారులకు అవార్డులను ప్రదానం చేశారు. 2024 ఏడాదికి గాను మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్రత్న అవార్డులతో అర్జున, ద్రోణాచార్య తదితర అవార్డులను కూడా రాష్ట్రపతి అందజేశారు. పారిస్ వేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో మహిళల షూటింగ్ విభాగంలో రెండు పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన యువ సంచలనం మను బాకర్‌తో సహా మొత్తం నలుగురికి ఖేల్రత్న అవార్డులను అందజేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన డి. గుకేశ్, హాకీ స్టార్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్‌లు 2024 సంవత్సరానికి గాను ఖేల్రత్న అవార్డులను అందుకున్నారు.తెలుగు రాష్ట్రాలకు చెందిన జివాంజీ దీప్తి (పారా అథ్లెటిక్స్), జ్యోతి యర్రాజీ (అథ్లెటిక్స్)లకు అర్జున వివరాలు 2లో

## కృష్ణాజలాలపై కెసిఆర్ పోరు ఫలించింది: కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 17:** బీడుబడ్డ తెలంగాణ భూములకు కృష్ణా జలాలను మళ్లించాలని ఉద్యమ నేత కెసిఆర్ చేసిన కృషి ఫలించిందని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో వాటాపై ట్రిబ్యునల్



ఉత్తర్వులపై ఎంఎల్‌సి కవిత ఎక్స్ వేదికగా స్పందించారు. కృష్ణా నీళ్లలో మా వాటా మాకే అని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన పోరాట ఫలాలు అందుకోవడం ఎంతో దూరంలో లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రాల వారీగా నీటి కేటాయింపులపై విచారణ జరపాలని గత పదేళ్లుగా కెసిఆర్ చేసిన వాదనకే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మొగ్గు చూపడం సంతోషకరమని అన్నారు. ఇది బిఆర్ఎస్ పార్టీ విజయం? తెలంగాణ ప్రజల విజయం అంటూ ట్వీట్ చేశారు.

# దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించడానికి పలు ప్రాంతాల్లో ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటుచేశామన్నారు.మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం దేశంలో ఆటో పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ దశాబ్దం చివరికి ఎలక్ట్రిక్ వాహనాల(ఇ÷ఎ)అమ్మకాలు ఎనిమిది రెట్లు పెరుగుతాయని అన్నారు. 5 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఫ్రేమ్-2 పథకం కింద రూ.8000 కోట్లకు పైగా సబ్సిడీగా ఇచ్చామని ప్రధాని పేర్కొన్నారు. దీంతో 16 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటుచేశామన్నారు. ఢిల్లీలోనే 1200 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు భారతదేశంలో నాణ్యమైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు కార్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపకపోయేవారని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారుతుండటంతో కార్లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ఏడాదికి దాదాపు 2.5 కోట్ల కార్లు విక్రయమవుతున్నాయని తెలిపారు. దేశ రాజధానిలోని భారత మండపంలో నేడు ప్రారంభమైన 'భారత్ మొబిలిటీ ఎక్స్ పో.. 22వ తేదీ వరకు జరగనుంది. యశోభూమి, గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్/మార్ట్ వేదికల్లో ఎక్స్‌పో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3053 దరఖాస్తులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి17:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3053 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 111, విద్యుత్ శాఖ కు సంబంధించి 100, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 2691 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 96 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# నేరేడ్‌మెట్ పరిధిలో డ్రగ్స్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

నిందితులు రాజస్థాన్‌కు చెందిన మహేష్, మహిపాల్‌గా గుర్తించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో అధిక ధరలకు నిందితులు హెరాయిన్ విక్రయిస్తున్నారని అన్నారు. నిందితులు రాజస్థాన్‌కు చెందిన వారైనా నేరేడ్‌మెట్ పరిధిలో స్థిరపడ్డారని అన్నారు. వినియోగదారులకు డ్రగ్స్ చేరవేయడంలో వివిధ పద్ధతులు వాడుతున్నారన్నారు. నిందితులు గ్యాస్ సిలిండర్ రిపేర్లు చేసే వారిగా పనిచేస్తున్నారని తెలిపారు. గ్యాస్ రిపేర్‌కు సంబంధించిన పరికరాల్లో ప్యాక్ చేసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని అన్నారు. గ్యాస్ సిలిండర్ వాల్వ్‌లలో ప్యాక్ చేసి విక్రయిస్తున్నారని తెలిపారు. అనుమానం రాకుండా ఇలాంటి టెక్నిక్స్ వాడుతున్నారని చెప్పారు. ఓలా, ఊబర్, రాపిడో సహా ఇతర మార్గాల ద్వారా వీటిని కస్టమర్లకు చేరవేస్తున్నారన్నారు. 200 గ్రాముల హెరాయిన్ లక్ష రూపాయలకు కొనుగోలు చేసి... దానిని దాదాపు రూ. 23 నుంచి 25 లక్షల వరకు విక్రయిస్తున్నారన్నారు. రాజస్థాన్‌కు చెందిన శంషుద్దీన్ అనే డ్రగ్ పెడ్లర్ నుంచి నిందితులు డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. 2024 నుంచి ఇప్పటి వరకు రాచకొండ పరిదిలో దాదాపు రూ. 88 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేశామని తెలిపారు. కమిషనరేట్‌లో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని చెప్పారు. పిల్లలు, యువత ఇలాంటి మత్తు పదార్థాలకు బలికావద్దంటే... ప్రజల సహకారం కూడా కావాల ని చెప్పారు. డ్రగ్స్ సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని అన్నారు. వీటిపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. కళాశాలల్లోకి వెళ్లి యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. నిన్న జరిగిన కాల్పుల ఘటనకు సంబంధించి తమ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు కూడా వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టారని సీపీ తెలిపారు.

# మను బాకర్, గుకేశ్‌లకు ఖేల్ రత్న పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

అవార్డులు లభించాయి. వీరితో పాటు మరో 32 మంది అర్జున అవార్డులను అందుకున్నారు. అంతేగాక ఐదుగురు ద్రోణాచార్య పురస్కారాలను స్వీకరించారు. లైఫ్ టైం కేటగిరీలో మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండ్ కొలాకో (ఫుట్‌బాల్) ద్రోణాచార్య పురస్కారాలను అందుకున్నారు. అన్ను రాణి (అథ్లెటిక్స్), నీతూ (బాక్సింగ్), స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ (షూటింగ్) తదితరులకు అర్జున అవార్డులను ప్రదానం చేశారు. సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ)లకు ద్రోణాచార్య అవార్డులు లభించాయి.**తెలుగు తేజం దీప్తికి అర్జున...** తెలంగాణ (వరంగల్)కు చెందిన స్టార్ పారా అథ్లెట్ జివాంజీ దీప్తి ప్రతిష్ఠాత్మకమైన అర్జున అవార్డును అందుకుంది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా దీప్తి ఈ పురస్కారాన్ని స్వీకరించింది. పారా అథ్లెటిక్స్‌లో దీప్తి అసాధారణ ఆటతో అలరిస్తున్న విషయం తెలిసిందే. పారిస్ పారాలింపిక్స్‌తో సహా ప్రపంచ ఛాంపియన్‌షిప్, ఆసియా అథ్లెటిక్స్ పోటీల్లో దీప్తి పతకాలు సాధించింది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా అర్జున అవార్డును ప్రకటించారు. మరోవైపు విశాఖపట్నంకు చెందిన జ్యోతి యర్రాజీ కూడా అర్జున అవార్డును అందుకుంది.

# మా మేనిఫెస్టోను కాపీ కొట్టారు

(మొదటి పేజీ తరువాయి)

ఉచితాలు మంచివి కావని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇంతవరకూ చెబుతూ వచ్చారు. ఇప్పుడు ఉచిత హామీలు గుప్పించడం ద్వారా గతంలో తాము చెప్పినది తప్పని, కేజీవ్రాల్ చేసింది సరైనదేనని ఒప్పుకున్నట్టు అయింది. ఉచితాలు హానికరం కాదని, దేశానికి భగవంతుని ప్రసాదమని మోదీ చెప్పాలి' అని కేజీవ్రాల్ డిమాండ్ చేశారు. కేజీవ్రాల్ పథకాలన్నింటినీ కొనసాగిస్తామని నడ్డా ఇప్పుడు చెబుతున్నారని, ఆ విషయాన్ని సంకల్ప్ పాత్రలోనూ చేర్చారని అన్నారు. ఢిల్లీలోని మొహల్లా క్లినిక్‌లను మూసేస్తామని నడ్డా చెబుతుండటంపై తాను ఈరోజు ఢిల్లీ ప్రజల వద్దకు వెళ్లి, మొహల్లా క్లినిక్‌కు కావాలా, వద్దా అని అడిగానని చెప్పారు. మొహల్లా క్లినిక్‌లకు అనుకూలంగా ఉన్న వారు ఆప్‌కు ఓటు వేయాలని, వద్దనుకునే వారు బీజేపీకి ఓటు వేయాలని అన్నారు.నా పని మరింత మెరుగ్గా ఎలా చేయాలో నాకు బాగా తెలుసు. కేజీవ్రాల్ చేసే పనే మీరు చేస్తే మిమ్మల్ని ఎందుకు ఎన్నుకోవాలని ప్రజలు బీజేపీని అడుగుతున్నారు' అని ఆయన చెప్పారు. బీజేపీ మేనిఫెస్టో క్లుప్తంగా చెప్పాలంటే, కేజీవ్రాల్ చేసిన పనిని బీజేపీ అభినందించిందని చెప్పారు. బీజేపీకి ఒక ఎ÷-లానింగ్ అంటూ ఏదీ లేదని, ఆప్ మేనిఫెస్టోపై, ఆప్ హామీలపై పోటీ చేయాలనుకుంటోందని విమర్శించారు. ఇంతకంటే దరుదృష్టం మరొకటి ఉండదన్నారు. ఎలాంటి విజన్ కానీ, ఆలోచనలు కానీ ఎ÷-లానింగ్ కానీ లేని పార్టీని తన జీవితంలో ఎన్నడూ చూడలేదని బీజేపీపై కేజీవ్రాల్ విమర్శించారు.

# స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు ఐటీఈలో నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటీఈతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయు వల్ల సింగపూర్ ఐటీఈ పాఠ్యాంశాలను మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి తొలిరోజు పర్యటనలోనే ఈ కీలక ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనలో తొలిరోజు విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది. కాగా.. ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వీవీఎన్ బాలకృష్ణతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సీఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్ భేటీలో పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలని.. అర గ్యారెంటీ అమలు

- సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కడిక్కడ నిలదీయండి
- బాకీలు అడిగినట్లుగా కాంగ్రెస్ నేతలను అడగండి
- తులం బంగారం సహా హామీలపై ప్రశ్నించండి
- చేవెళ్లలో ఉప ఎన్నిక రావడం ఖాయం
- హామీలను అమలు చేసేదాకా నిలదీస్తూనే ఉంటా
- షాబాద్ బిఆర్ఎస్ రైతు ధర్నా సభలో కెటిఆర్



**తొలి అక్షరం/రంగారెడ్డి,జనవరి 17:** కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలని చెప్పి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన ప్రసంగించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న 1.67 కోట్ల మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,500 చొప్పున రూ.30వేలు సీఎం రేవంత్‌రెడ్డి బాకీ ఉన్నారు. ఒక్కో రైతుకు ఎకరానికి రూ.17,500 బాకీ పడ్డారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని నిరూపిస్తే రాజీనామా చేస్తా. గతంలో రైతుబంధుకు అడ్డుగా పిటిషన్ వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ మహిళలు, రైతులు నిలదీయాలని ఈ సందర్భంగా కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రుణమాఫీ వంద శాతం పూర్తయిందని నిరూపిస్తే.. నేను, మా ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తాం' అంటూ సవాల్ విసిరారు. ఆరు గ్యారెంటీలు ఇచ్చి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. కేవలం ఫ్రీ బస్సుతో సరిపెట్టారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు రేవంత్ రూ.30 వేలు బాకీ పడ్డారని.. రూ.30 వేలు ఇస్తేనే ఓటేస్తామని మహిళలు నిలదీయాలని మాజీ మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడు రూ.7600 కోట్లు రైతుబంధు వేసేందుకు తాము సిద్ధమైతే ఈసీకి లేఖ రాసి రైతు బంధును వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. యాసంగి పంట సమయంలో రైతుల కోసం రూ.7600 కోట్లు పెడితే.. రేవంత్ ప్రభుత్వం వచ్చాక నాట్లు వేసే సమయంలో కాకుండా.. పార్లమెంటు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతుల ఖాతాలో వేశారని విమర్శించారు. ఒక్కసారి మాత్రమే కేసీఆర్ ఇచ్చిన డబ్బులను రైతు భరోసా కింద వేశారని.. ఆ తరువాత రైతు భరోసా ముచ్చటే లేదన్నారు. రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకతలేదా ..? బంగారం షాపుడో నిన్ను నమ్మడం లేదా..? పెళ్ళైన ఆడబిడ్డలకు 80 వేల చొప్పున బాకీ ఉన్నాడు. సిలిండర్ ఫ్రీగా వస్తలేదు. కరెంట్ 200 యూనిట్ల ఫ్రీగా ఇవ్వడం లేదు. పచ్చి మోసగాడు.. పచ్చి అబద్దాల కోరు సీఎం రేవంత్.. 420 కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి. మనం కేసులు పెట్టినా.. పోలీసులు దరఖాస్తు తీసుకోవడం లేదు. రేవంత్ రెడ్డి భయం పట్టుకుంది వాళ్లకు. అందుకే ఓట్లప్పుడే రేవంత్ రెడ్డికి చురుకు పెట్టాలని కేటీఆర్ చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలోనే ఉప ఎన్నిక రాబోతుందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను రైతులు, ఆడబిడ్డలు ఎండగట్టాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌కు ఓటేయడంతో ఇక్కడున్న ఎమ్మెల్యే గెలిచిండు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సంకలో జొచ్చిండు. అభివృద్ధి కోసం పోయాను అని అంటుండు. ఈ ఏడాదిలో ఏం అభివృద్ధి జరిగింది..? రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా అమలైందా..? ఆడబిడ్డలకు తులం బంగారం, స్కూటీ ఇచ్చావా..? ఏం అభివృద్ధి అయింది.. ఉన్నది పీకింది. ఎన్నికలు వచ్చినప్పుడు చేవెళ్లలోనే కాదు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల 10 నియోజకవర్గాల్లో బుద్ధి చెబుదాం. రైతు భరోసా వేయనందుకు, వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టినందుకు, రుణమాఫీ మోసం చేసిందుకు, ఆడబిడ్డలకు రూ. 2500 ఇవ్వనందుకు, మా భూమి మాకే ఉండాలన్న పాపానికి 40 మంది రైతులను జైల్లో పెట్టి హంసించినందుకు.. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం. చివరకు వృద్ధులను కూడా మోసం చేసిండు. ఆసరా పెన్షన్లు 4 వేలు ఇవ్వడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.రేవంత్ రెడ్డి నోటికి హద్దు లేదు. మందికి పుట్టిన బిడ్డలను మా బిడ్డలు అని చెప్పుకుంటుండు. కేసీఆర్ ఇచ్చిన 44 వేల ఉద్యోగాలను నేను ఇచ్చిన అని చెప్పుకుంటూ మోసం చేస్తున్నాడు. ఇవాళ షాబాద్‌లో జరిగిన ధర్నా మొట్టమొదటి.. మిగతా చోట్ల కూడా ధర్నా చేస్తాం. 70 లక్షల మంది రైతుల పక్షాన, 22 లక్షల మంది కౌలు రైతుల పక్షాన, భూమి లేని నిరుపేదల పక్షాన అడుగుతున్నాం.. ఇచ్చిన మాట నిలబెట్టుకో.. అందరికీ రైతుభరోసా జమ చేయ్.. లేదంటే రేపు పంచాయతీ ఎన్నికల్లో నీ వీపు చింతపండు చేస్తారు మా ఆడబిడ్డలు, రైతులు. ఇది ఆరంభం మాత్రమే.. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతూనే ఉంటాం.. ఎన్ని కేసులు పెట్టినా.. జైళ్లకు పంపించినా రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు.ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, భారాస నేతలు శ్రీనివాస్‌గౌడ్, పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)



సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారంనాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ , హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్,జిహెచ్ ఎం సీ కమిషనర్ ఇలంబర్తి, సిఎంఆర్‌వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి జాబితా, నివాస స్థలం లేని వారి జాబితా రెండు జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్‌లో 274 మంది ఇంజనీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర ప్రభుత్వ విభాగాలలో ఇంజనీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించు కోవచ్చు వంటి అంశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా మంత్రి సిఎస్ కి సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. విలేజీ రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని ఇందుకోసం విఆర్వో, విఆర్ఎ నుంచి అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించాలని, ఈ పరీక్షకు సంబంధించిన విధివిధానాలను తక్షణమే రూపొందించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అదనంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో సర్వేయర్ల ఎంపికకు కావలసిన ప్రణాళిక తయారు చేయాలని ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

# పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

- కొత్త కార్డులను 26 నుంచి ఇవ్వబోతున్నాం
- విపక్షాల దుష్ప్రచారం నమ్మకండి
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ




**తొలి అక్షరం/కరీంనగర్,జనవరి 17:** పాత రేషన్ కార్డులు తొలగిస్తారనే ప్రచారం అబద్ధమని, అలాంటివి నమ్మవద్దని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు. అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుండి కొత్త కార్డులు ప్రభుత్వం ఇస్తుందని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే.. సంబంధిత అధికారికి, ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చని మంత్రి పొన్నం చెప్పారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ? 'జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుంది. తెలంగాణ ప్రజలకు కొన్ని అంశాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నా. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త చెబుతున్నా. అర్హత ఉన్న వారికి జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం ఇస్తుంది. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయి. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వవచ్చని తెలిపారు. 'పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే నమ్మవద్దు. కుల సర్వే ఆధారంగా అప్లికేషన్ల సమాచారంతో కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి. ఇందుర్తిలో 71 కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తున్నాయి. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం. రైతు భరోసా 12 వేలు ఇస్తున్నాం. మండల స్థాయిలో ఎంపీడీఓతోపాటు యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం పక్రియకు బాధ్యులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లేదా జీసీఎస్ఓ పర్యవేక్షకులుగా ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గంగరబోయిన రఘు

● తన మన బేధం లేదు పక్క జిల్లాలోను సేవా కార్యక్రమాలు ● సహాయం చేయడమే నా లక్ష్యం ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటా



**తొలి అక్షరం/మరిపెడ జనవరి 17:** జనగామ జిల్లా జనగామ మండలం చిటకోడూరు గ్రామానికి చెందిన సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతునికి భార్య ఇద్దరు పిల్లలున్నారు కాగా వారి దీనస్థితినీ దిన దిన గండంగా మారడంతో విషయం తెలుసుకున్న కురవి కి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు ఇన్స్టాగ్రాం రఘు తన ఫాలోవర్స్ తిరుపతిలో ఉండే సుధీర్ కి విషయం వివరించగా అతను స్పందించి వెంటనే రఘుకు అక్షరాల ఐదు వేల రూపాయలు పంపించి ఆ కుటుంబానికి,పిల్లలకు తండ్రి లేని లోటు మనం తీర్చలేము మన వంతు సహాయంగా అవసర నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## పేద విద్యార్థికి లాప్‌టాప్ బహూకరించిన దొంతి అవియుక్త్ రెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట జనవరి 17:** చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామానికి చెందిన మంతెన ప్రభుదాస్ కుమారుడు మంతెన సన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెం నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనిరింగ్ రెండవ సంవత్సరం చదువుతుండగా సన్నీ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ స్థానిక నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఏమ్మెల్యే కుమారుడు యువ నాయకుడు దొంతి అవియుక్త్ రెడ్డి సహకారంతో ఏసర్ కంపెనీకి చెందిన 55990 రూపాయల విలువ గల లాప్ టాప్ ను పేద విద్యార్థి మంతెన సన్నీకి బహుకరించగా మంతెన సన్నీ దొంతి అవియుక్త్ రెడ్డి రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/పెద్దవంగర, జనవరి 17:** పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పాల్గొని వివిధ మండలాలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసి అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వములో పేదలకు పెద్దపీటగా వేస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి ఎంతగానో తోడ్పడు తుందని పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ వెన్నంటూ ఉంటుం దని తెలియజేసినారుఈ కార్యక్రమం లొ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. మండల ప్రధానకార్యదర్శి పొడిశెట్టి సైదులు.యూత్ అధ్యక్షులు బిసు హరికృష్ణ.ఎస్ టీ సెల్ అధ్యక్షులు సీతరాములు.పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ వేణు. మండలం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిని కలిసిన మాదిగ సంక్షేమ సంఘం సభ్యులు

● డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ప్రతిష్ఠ కోసం వినతిపత్రం అందజేత

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి17:** తార్నాక డివిజన్ మాణికేశ్వరి నగర్ మాదిగ సంక్షేమ సంఘం సభ్యులు శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ని టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి ని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో కలుసుకున్నారు.ఈ సందర్భంగా మాణికేశ్వరి నగర్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్



విగ్రహం ప్రతిష్ఠ కోసం వినతిపత్రం అందజేశారు.అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ఠకు ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకొని విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగు తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుమార్,రవి,గిరిబాబు, కళ్యాణ్,వరదరాజు, నేత్వంత్‌లు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక సంస్కరణలు ఇంకా అవసరం

● ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి17:** దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక సంస్కరణలు ఇంకా అవసరం ఉందని ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు అన్నారు.చిన్న వ్యాపార వేత్తలు, రుణగ్రహీతలు భారతదేశంలోని ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన సమస్యలను ప్రతిబింబిస్తున్నాయనీ తెలిపారు.ఈ అంశాలను ప్రామాణికంగా పరిష్కరించడం వలన వ్యక్తులు మాత్రమే కాకుండా మొత్తం ఆర్థిక వ్యవస్థకు మేలు కలుగుతుందనీ పీవీ రావు పేర్కొన్నారు.చిన్న వ్యాపార వేత్తలు, రుణగ్రహీతలకు మద్దతు,ప్రకృతి వైపరీత్యాలు వ్యాపార అంతరాయాల సమయంలో రుణగ్రహీతలకు మద్దతు ఇవ్వడం కోసం ప్రత్యేక విధానాలు అమలు చేయడం అవసరం అని అన్నారు.**ప్రభుత్వ చర్యలు:** రుణ పునర్నిర్మాణ పథకాలు ప్రవేశపెట్టడం.వడ్డీ సబ్సిడీలు లేదా మారటోరియం పథకాలు అమలు చేయడం.రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఎమర్జెన్సీ నిధులను ఏర్పాటు చేయడం.బ్యాంక్ వేలం పద్ధతుల సంస్కరణ,ఆస్తులను వేలం వేయడంలో పారదర్శకత కొరత ఉంటే ఇది రుణగ్రహీతలకు అన్యాయం జరుగుతుందని పీవీ రావు ఆవేదన వ్యక్తం చేశారు.వేలం విధానంలో సాంకేతిక పారదర్శకత రుణగ్రహీతలకు సరైన సమయం ఇచ్చే పద్ధతులు తీసుకురావాలనీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.రుణాలు తిరిగి చెల్లించడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలనీ అన్నారు.విలువ తగ్గిన ఆస్తులకు సంబంధించి మళ్లీ రుణాలు సానుకూలంగా పునర్నిర్మించగల విధానం అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.చిన్న రుణగ్రహీతలు,పెద్ద డిఫాల్టర్లకు మధ్య సరైన న్యాయం జరగాలనీ ఆశాభావం వ్యక్తంచేశారు.**ప్రభుత్వం/ఆర్బీఐ చర్యలు:** పెద్ద డిఫాల్టర్లపై స్క్రూటినీ మెకానిజం బలోపేతం చేయాలన్నారు.ఎగవేసిన డిఫాల్టర్లకు భిన్నంగా,చిన్న రుణగ్రహీతల కోసం ప్రత్యేక ఉపశమనం చట్టాలను తీసుకురావాలనీ పేర్కొన్నారు.రుణ క్షమాపణ పథకాలను అమలు చేయడంలో సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోవాలనీ తెలిపారు. పునరావాసం,ఆర్థిక పునరుద్ధరణ కొవిడ్–19 వంటి పరిస్థితుల తర్వాత చిన్న వ్యాపారాలు తిరిగి కోలుకోవడానికి వారికి ప్రభుత్వాల మద్దతు ఎంతైనా అవసరం ఉందని అన్నారు. **సహాయక ప్యాకేజీలు:** ఎంఎస్ఎంఈఎస్ కోసం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలు రుణ ప్రోత్సాహకాలు ఇవ్వాలనీ పీవీ రావు కోరారు.**రుణాలు మంజూరు చేయడంలో తక్షణ డిస్బర్స్‌మెంట్.** మెంటర్‌షిప్ ప్రోగ్రాములు,పునరావాస యోజనలను మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనీ అన్నారు.బ్యాంకర్లపై ఒత్తిడిని తగ్గించడం,బ్యాంకులపై ఉండే ఎన్పిఏ రికవరీ టార్గెట్లు చిన్న వ్యాపారాలు, వ్యక్తులకు కష్టాలు పెంచుతాయనీ పీవీ రావు అన్నారు.**సమతుల్యత:** రికవరీ ప్రాసెస్‌లో కఠినమైన లక్ష్యాల బదులు సానుభూతి,సహకార పద్ధతులు అవసరమన్నారు.బ్యాంకు అధికారులకు సరైన ప్రశిక్షణా పథకాలు ఏర్పాటు చేయాలనీ కోరారు.పబ్లిక్ అవేర్‌నెస్, సాంస్కృతిక ప్రాతినిధ్యం ఈ సమస్యలపై అవగాహన కలిగించడం, స్థిరమైన మార్పుకు చాలా కీలకమన్నారు. **చిత్ర, మీడియా ప్రతిఫలాలు:** సామాజిక సమస్యలను ప్రతిబింబించే కథనాలు, డాక్యుమెంటరీలు రూపొందించడం. సమస్యలను చర్చించే ఫోరమ్‌లు, న్యాయవాద కార్యక్రమాలు నిర్వహించడం అవసరమన్నారు.తన సూచనలు ఒక సమగ్ర, సానుకూల దృష్టికోణాన్ని ప్రతిబింబిస్తున్నాయనీ పీవీ రావు తెలిపారు.ప్రభుత్వం,ఆర్థిక సంస్థలు,ప్రజలు కలిసి పనిచేసి,



రుణగ్రహీతలకు మద్దతు బ్యాంకింగ్ వ్యవస్థలో నమ్మకం పెంపొందించే మార్గాల్లో పనిచేయడం అత్యవసరం అని ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు.ఈ అంశాలు ఎంతో ఆచరణీయమైనవి అదేవిధంగా సమాజంలో మార్పు తేవడానికి సహాయపడతాయనీ పీవీ రావు అభిప్రాయపడ్డారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళితే సహించబోము

● రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి17:** అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్లను పెంచిన తర్వాతే కార్పోరేట్ ఎన్నికలు నిర్వహించాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభ్యుత్వాని డిమాండ్ చేశారు.జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా కాచిగూడ లోని ఓ హొటల్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో బీసీ మేధావుల సదస్సు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య,మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి,ఏఐసిసి ఓబిసి జనరల్ సెక్రటరీ కత్తి వెంకటస్వామి,బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ....స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచినట్లయితే పంచాయతీ సభ్యులుగా, సర్పంచ్‌లుగా,ఎంపీటీసీలుగా,ఎంపీపీలుగా, జడ్పీటీసీలుగా,జడ్పీ చైర్మన్లుగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.తక్షణమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు సిఫారసు మేరకు డెడికేషన్ కమిషన్ రిపోర్టుతో సహా అసెంబ్లీలో చట్టం చేస్తే రాబోయే కాలంలో ప్రభుత్వానికి ఏ విధమైనటువంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని ఆర్ కృష్ణయ్య సూచించారు.దేశంలో జరిగే జనగణనలో బీసీ కుల గణన చేర్చాలని కోరారు.బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తూనే రాజకీయ అధికారమే లక్ష్యంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయనున్నట్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.సి సంఘల నాయకులు హాజరయ్యారు.

# సూరి పోరాటపటిమ స్ఫూర్తిగా ప్రజా ఉద్యమాలు కొనసాగించాలి

● సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

**తొలి అక్షరం/కురవి, జనవరి 17:** తను నమ్మిన సిద్ధాంతం తో చివరి వరకు పోరాట ప్రజా ఉద్యమాలు కొనసాగించిన సురేందర్ కుమార్ సూరి స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో సురేందర్ కుమార్ సూరి రెండవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సురేందర్ కుమార్ చిన్ననాటి నుండే కమ్యూనిస్ట్ రాజకీయాలకు ఆకర్షితులై మూడు దశాబ్దాలుగా అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించి, పార్టీ విస్తరణకు కృషి చేసి, ఎన్ని ప్రలోభాలు, ఆటంకాలు వచ్చినా తుది శ్వాస వరకు పార్టీలోనే కొనసాగిన అంకిత భావం కల నాయకుడు అని కొనియాడారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ బుర్ర సమ్మయ్య తురక రమేష్ దొంతు రామ్మూర్తి కన్నే వెంకన్న దూదికట్ల సారయ్య బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు నిలిగొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ కురవి పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్,వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలి

- మండల ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు మౌనేందర్
- కార్యదర్శిగా విజయ్ యాదవ్
- తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**తొలి అక్షరం/నెల్లికుదురు, జనవరి 17:** ప్రజా పాలన ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలని మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కుమ్మరి కుంట్లమౌనేందర్ ప్రభుత్వానికి విన్నవించారు. శుక్రవారం నెల్లికుదురు ప్రభుత్వ విశ్రాంతి భవనంలో తెలంగాణ ఉద్యమకారులు సమావేశమై, ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మండల అధ్యక్షులు గా కుమ్మరికుంట్ల మౌనేందర్, కార్యదర్శిగా కసరబోయిన విజయ్ యాదవ్ లు ఎన్నికైనారు,నూతన మండలఉద్యమకారులఫోరం అధ్యక్షులు కుమ్మరి కుంట్ల



మౌనేందర్ మాట్లాడుతూ. ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి నెలవారి పెన్షన్, ఇంటికో ఉద్యోగం,నివాస స్థలం మంజూరు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వంవెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా కోరారు.కాగా మండల ముఖ్య సలదారులుగా మద్ది వెంకన్న, జిలకర యాలాద్రి ని ఎన్ను కోగా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానుకోట



ఉద్యమకారుల ఫోరం టీ యు ఎఫ్ జిల్లా అధ్యక్షులు ముద్దసానివెంకటేశ్వర్లు,తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు అన్నపురం వెంకన్న గౌడ్,బిసి రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులు వరిపెల్లిఉప్పలయ్య,తదితరులు పాల్గొనగా, ఈనెల చలో మానుకోట జనవరి19న ఆదివారం రోజున 10 గంటలకు జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నెల్లికుదురు మండలంలోని అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## నిధుల కేటాయించి తండాలను ఆదుకోండి..

- బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్..
- ఐటిడిఎ పిఓకు వినతి..



**తొలిఅక్షరం/నెల్లికుదురు, జనవరి 17:** ఐటీడీఏ ఎటునాగారం ద్వారా అధిక నిధులు కేటాయించి తండా ల అభివృద్ధికి తోడ్పడాలని ఐటిడిఎ పి ఓ కు బిజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్ వినతిపత్రం అందజేశారు. అనంతరం మదన్ లాల్ విలేకరులతో మాట్లాడుతూ కునాయి కుంట తండా కు బీటీ రోడ్డు పనులకు నాయికుంట తండా రోడ్ల పనులకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందాన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని,గత 2017 నుండి 2021 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్టీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయాలని,ఎస్ ఎస్ స్కీమ్ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్ సబ్సిడీని విడుదల చేయాలని అదేవిధంగా గిరిజన నిరుద్యోగులు స్వయం ఉపాధి కొరకు కుటుంబ పోషణకై ప్రభుత్వం వారు అర్హులైన పేదవారికి ఉపాధి కొరకు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ఈ ఎస్ ఎస్ స్కీం లబ్ధిదారులను గుర్తించి గతంలో బ్యాంకు లింకు ద్వారా యూనిట్లను మంజూరు చేసినప్పటికి బ్యాంకు వారు సబ్సిడీ అమౌంట్ ను తీసివేసి బ్యాంక్ లో నిండి అట్టి అమౌంటును ఫిక్స్ డిపాజిట్ చేయించి నన్ ఆపరేటింగ్ అకౌంట్ లోన్ చేయడం జరిగిందన్నారు. అకౌంట్ నెంబర్ ను జనరేట్ చేసి లబ్ధిదారులు అందరికీ మంజూరు అయినా సబ్సిడీ అమౌంట్ ట్రై కార్ వారు చెక్కును రాసి ఫైనాన్స్ నందు పంపినారు. ఆ చెక్కులు నేటికీ వరకు క్లియర్ కాకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని ఇట్టి విషయంపై తక్షణమేసమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు. భోజ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయారు

- దొంతి మాధవరెడ్డి అండదండలతో ఎదిగి రాజకీయం కోసం పార్టీలు మారిన చరిత్రను ప్రజలు మర్చిపోరు
- పత్రికా సమావేశాలు పెట్టే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదు
- పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**తొలి అక్షరం/నర్సంపేట, జనవరి17:** నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని అభివృద్ధి నిధులపై మాట్లాడే అర్హత ఇప్పుడు లేదని 5 సంవత్సరాలు ప్రజలు నిన్ను ఆదరిస్తే కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన అని చెబుతున్న నువ్వు అభివృద్ధి ఎక్కడిది అక్కడే అస్తవ్యస్తంగానే వదిలిపెట్టి పోయావన్నారు,రోడ్లుగాని, కమిటీ,మోడల్ మార్కెట్, నాన్ వెజ్. మార్కెట్,పాకాల ఆడిటోరియం,ఇవన్నీ తెచ్చి ప్రజల ధనాన్ని నిధులను దుర్వినియోగం చేసి మధ్యలో వదిలేసి వెళ్లిన చరిత్ర మీది కాదా అనీ అన్నారు ప్రస్తుత నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి వాటన్నిటిని కూడా నిక్కచ్చిగా పూర్తి చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అభివృద్ధి నిధులు మేమే తెచ్చామని ప్రగర్భాలు పలకవలసిన అవసరం లేదని ఎవ్వరు అధికారంలో ఉంటే వారికి నిధులు మంజూరు కావడం జరుగుతుందని వారే అభివృద్ధి చేయడం జరుగుతుంది కానీ మాజీ ఎమ్మెల్యే నిధులతోనే ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి చేస్తున్నారని చోటా మోటా నాయకులు పత్రిక సమావేశాలు పెట్టి విమర్శించే అర్హత వాళ్లకు లేదని రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే ఈ విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే దొంతిని విమర్శించే నైతిక హక్కు అర్హత పత్రిక సమావేశాలు పెట్టే నాయకులకు లేదన్నారు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.అండదండలతో అధికారికంగా ఎదిగి స్వార్థం రాజకీయల కోసం పార్టీలు మారిన మీరు ఎమ్మెల్యే దొంతిని విమర్శించే హక్కు ఉందా అని ప్రశ్నించారు మీరు భగీరథ పేరుతో ధ్వంసం చేసిన సీసీ రోడ్లను,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో రూపాయలు 40కోట్లతో పట్టణంలో అన్ని వార్డులల్లో సీసీ రోడ్లను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తున్నామని అన్నారు ఇకపై పత్రిక సమావేశాలు పెట్టి నైతిక విలువలు మర్చిపోయి మాట్లాడే చోటా మోటా నాయకుల పద్ధతిని మార్చుకోకపోతే ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## ఏడుపాయల జాతరకు వివిధ హక్కుల కోసం టెండర్ల నిర్వహణ



**తొలి అక్షరం/పాపన్నపేట జనవరి 17:** ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం నందు మాగాఅమావాస్య, మహాశివరాత్రి జాతరకు కొన్ని హక్కులు పొందడానికి సీల్ టెండర్, కం బహిరంగ వేలం శుక్రవారం నిర్వహించారు. మాఘ అమావాస్య మరియు మహా శివరాత్రి జాతరలో తాత్కాలిక తడకల పందిరి వేయుటకు. 2.లక్షల 34 వేలు కు లింగంపల్లి చెందిన కవిత హక్కు పొందిగా, తాత్కాలిక విద్యుత్ దీపల అలంకరణకు 3 లక్షల 40వేల కు సికింద్రాబాద్ కు చెందిన అశోక్ హక్కు పొందినట్లు ఆలయ ఇఓ చంద్రశేఖర్ వెల్లడించారు. , ఈ టెండర్లకు దేవాదాయ శాఖ నుండి ఇన్స్పెక్టర్గా రంగా రావు , దేవాదాయ శాఖ సిబ్బంది హాజరయ్యారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న వరంగల్ ముద్దుబిడ్డ తెలంగాణ క్రీడారత్నం

- హర్షం వ్యక్తం చేసిన ఆర్,డి,ఎఫ్ కల్లెడ ఫౌండర్ ఎర్రబెల్లి వందిత-రామ్మోహన్ రావు





**తొలి అక్షరం/నెక్కొండ, జనవరి 17:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని ఆర్డీఎఫ్ కల్లెడ నుండి రాష్ట్రపతి భవన్‌లో జరిగిన జాతీయ క్రీడా అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డును అందుకున్న మన తెలంగాణ క్రీడారత్నం, వరంగల్ ముద్దుబిడ్డ, పారా ఒలింపియన్ అథ్లెట్ దీప్తి జీవంజి కి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఆర్డిఎఫ్ కల్లెడ ఫౌండర్ ఎర్రబెల్లి ఎర్రబెల్లి రామ్మోహన్ రావు మాట్లాడుతూ జీవంజి దీప్తి అర్జున అవార్డు రావడం ఎంతో సంతోషకరమని కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి దీప్తి ఆర్ డి యఫ్ కళాశాల నుండి అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయమై పర్వతగిరి మండల ప్రజలు మరియు కల్లెడ గ్రామ ప్రజలు, ఆర్, డి, ఎఫ్ (రూరల్ డెవలప్మెంట్ ఫౌండేషన్) ఫౌండర్ ఎర్రబెల్లి రామ్మోహన్రావు సంతోషాన్ని వ్యక్తం పరచడం జరిగింది, అదేవిధంగా ఆర్డిఎఫ్ కల్లెడ తరపున సన్మానించడం జరిగింది. ఇలాంటి మరెన్నో విజయాలు సాధించే విద్యార్థిని,విద్యార్థులను తయారు చేసే ఏకైక విద్య సంస్థగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తుందని ఎర్రబెల్లి రామ్మోహన్రావు కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఎఫ్ ప్రిన్సిపల్ ఆడెపు జనార్ధన్, వైస్ ప్రిన్సిపల్ ఏ, రాజు, లెక్చరర్స్ అందరూ దీప్తి జివాంజి ని సన్మానించడం జరిగింది.తెలంగాణ నుంచి మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా మెరుగైన స్పోర్ట్స్ పాలసీతో ప్రజా ప్రభుత్వం ముందుకుపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

## పివైఎల్ జిల్లా కార్యదర్శిగా "ఇరుగు అనిల్"

- యువత దేశ రాజకీయాలను శాసించాలి..
- విప్లవ కమిటీల విలీనం చరిత్రాత్మకం..



**తొలిఅక్షరం/నెల్లికుదురు, జనవరి 17:** నెల్లికుదురు మండలం బంజర గ్రామానికి చెందిన కామ్రేడ్ ఇరుగు అనిల్ ను పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ లో ఈమేరకు విప్లవ ప్రజా సంఘాలు రెండు వీలిన సమా వేశం నిర్వహించగా అనంతరం నూతనంగా ఎన్నికైన పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ, విప్లవ ప్రజా సంఘాలు 50 సంవత్సరాల చరిత్ర లో చిలికలు అవడమే తప్ప విలీనం మనేది జరగలేదని,నేడు రెండు విప్లవ ప్రజా సంఘాలు వీలినం చారిత్రాత్మకంగా చరిత్రను సృష్టించయా న్నారు, వీలినం సందర్భంగా అనేక సవాళ్లు మన ముందు ఉన్నాయని, మన దేశంలో రాష్ట్రంలో కులం మతం డబ్బు నేడు దేశ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తుందని వాటికి వ్యతిరేకంగా యువకులను నిరంతరం చైతన్య పరుస్తూ ఉద్యమాలను నియ మించాలన్నారు .యువకులకు యువకులఆలోచనలను చదువుల వైపు వారి భవిష్యత్ వైపు ఉద్యమాల వైపు కాకుండా ఈ దేశంలో విశ్వ సంస్కృతికి అలవాటు పరుస్తూ అనేక రూపంలో డ్రక్స్ మందు చెడు అలవాట్లతో,క్లబ్ లకు పబ్బులకు ప్రభుత్వాలు అలవాటు పరుస్తూ యువత శక్తిని ఆలోచనలను నిర్వీర్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.70 సంవత్సరాల కాలంలో పాలకులు మారుతున్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యార్థి యువతకు ఉపాధి అవకాశ లభిస్తాయని కోటి ఆశలతో ఎదురుచూసిన యువకుల పట్ల టిఆర్ఎస్ ప్రభుత్వం నిరాశ చూపింది.నేడు అదే దారిలో కాంగ్రెస్ ప్రభుత్వం అదే తీరులో నడుస్తున్నదని , దేశంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని నాగుపాముల విషం చిమ్ముతున్నది మతాల పేరుతో అనేక దాడులు హత్యలు దేశంలో అల్లర్లకు అడ్డు లేకుండా పోయింద న్నారు.ఇలాంటి పాలకులకు గుణపాఠం చెప్పాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండి యువకులు దేశ రాజకీయాలను శాసించాలని దేశ రక్షణ కొరకు పాటుపడాలని బానిసత్వాన్ని వీడాలని యువత ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు.

## ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు భరోసాగా కాంగ్రెస్ పాలన

- మాజీ కో ఆప్షన్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/చిన్న గూడూర్, జనవరి 17:** చిన్న గూడూరు మండల కేంద్రము లోని మాజీ కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్ నిన్న స్వల్పంగా అస్వస్థతకు గురికావడంతో ఆయనను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రమోద్ రెడ్డి లు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దాసరి రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంపాల శ్రీను ఉన్నారు. జర్నలిస్టు లు గాడిపెల్లి శ్రీను, శ్రీపాల్ జంపాల సత్య,బోయిని నరేంద్ర,పరామర్శలో ఉన్నారు.

## బోనస్ డబ్బులు ఇంకా ఇవ్వరా..?

**తొలి అక్షరం/పాపన్నపేట, జనవరి 17:** ప్రభుత్వం ఘనంగా ప్రకటించిన సన్న వడ్ల బోనస్ ఇప్పటివరకు చాలామంది రైతులకు అందలేదని బి ఆర్ యస్ నాయకుడు ఆరేపల్లి మాజీ సర్పంచ్ శ్రీనాథరావు ఆరోపించారు. వడ్లు తూకం వేసి 30 రోజులు దాటిన బోనస్ పడని రైతులు యూసుఫ్ పేట్ సెంటర్లో దాదాపుగా 90 పైచిలుకు రైతులు ఉన్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే బోనస్ అందించాలని ఆయన కోరారు.

## మాజీ ఎంపిపి" గోగుల మల్లయ్య" త్వరగా కోలుకోవాలి..

- మండల కాంగ్రెస్ నేతల పరామర్శ..



**తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి 17:** మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య యాదవ్ త్వరగా కోలుకోవాలని, మండల కాంగ్రెస్ నేతలు ఆకాంక్షించారు. శుక్రవారం మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన గోగుల మల్లయ్య యాదవ్ ను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురియై హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన సందర్భంగా మల్లయ్యను కాంగ్రెస్ నేతలు ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు గుగ్లోత్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ. మల్లయ్య గతంలో ప్రజా ప్రతినిధిగా మండల ప్రజల మన్ననలు పొందారని,త్వరగా కోలుకొని మరిన్ని సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తంచేశారు.కాంగ్రెస్ పార్టీకి మల్లయ్య సేవలు అవసరమని,కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. మల్లయను పరామర్శించిన వారిలో పిఎ సి ఎస్ డైరక్టర్ రావుల సతీష్.ఎఎంసి డైరక్టర్ భాస్కర్ నాయక్, నాయకులు కొప్పు శ్రీను,గోగుల అశోక్ ఆనంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...

**తొలి అక్షరం/బెజ్జంకి, జనవరి 17:** మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలో అంబేద్కర్ మహిళా సంఘం కల్లెపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.



## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం



**తొలి అక్షరం/కోరుట్ల జనవరి 17:** మెట్ పల్లి మండలం కొండ్రికర్ల గ్రా మంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు కలసి మెట్ పల్లి మార్కె ట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ను ఘనంగా సన్మానించి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.మున్నూ రు కాపు జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ మండల అధ్య క్షుడు ఆకుల శ్రీనివాస్ లను కూడా సన్మానించారు. జిల్లా మున్నూరు కాపుల సంక్షేమం కోసం కృషి చేస్తా నని జిల్లా అధ్యక్షులు చెదలు సత్య నారాయణ హామీ ఇచ్చారు. ఈ కా ర్యక్రమంలో కొండ్రికర్ల గ్రామ ము న్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## టీడిఎస్ఏ ఆధ్వర్యంలో ఉచిత బస్తి దంత వైద్య పరీక్షలు..



**తొలి అక్షరం/సుల్తానాబాద్:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణ పరిధిలోతెలంగాణ డెంటల్ స్టుడెంట్స్ అసోసియేషన్ టీడిఎస్ఏ వారి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని రాజీవ్ మార్కెట్ లో ఉచిత దంత పరీక్షలతో పాటు మరియు మందులు ఉచితంగా ఇచ్చారు, అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లో గవర్నమెంట్ హాస్పిటల్ మరియు మహాలక్ష్మి డెంటల్ క్లినిక్ కి వైద్యం సులభం అయి విధంగా అందిస్తామని తెలిపారు. టీడిస్ఏ అధ్యక్షులు బాలుసాని మణిదిప్, సభ్యులు, యువసంకల్ప వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ , రాజీవ్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు దేశెట్టి రవీందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ , వైద్యుల గరిగే విశ్వనాథం, అమ్ముల మంజుల, తిరుమల, ప్రజలు పాల్గొన్నారు.

## భూ సర్వే నిర్వహించిన రెవిన్యూ అధికారులు..




**తొలి అక్షరం/అక్కన్న పేట:** ఈరోజు సిద్దిపేట జిల్లాఅక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో సాగుకుయోధ్యం కానీ భూముల పరిశీలన ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖ అధికారులు సాగుకుయోధ్యం కానీ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామాల్లో కాలనీగా మారిన భూములు, రియల్ ఎస్టేట్, రాళ్ల రప్పలు కొండలుగా ఉన్న భూములను పరిశీలించినట్టు తెలిపారు ఈనెల 20 వరకు ఈ సర్వే నడుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మల్లేశం తిరుమల గ్రామవాసులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డు సర్వే నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు...




**తొలి అక్షరం/బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ 17వ వార్డులో ఈరోజు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో వార్డు లో అభివృద్ధి పనుల మీద, నూతన రేషన్ కార్డు సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఉదయ్ కిరణ్ మరియు ఖాన్ సమక్షంలో లబ్ధిదారుల ఇంటి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కాంగ్రెస్ నాయకులు కుడికాల శివ శంకర్, రేగుంట సమంత్, జంగపల్లి శ్రీనివాస్, నాతరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో ప్రయాణికుల మర్యాద దినోత్సవం



**తొలి అక్షరం/కోరుట్ల జనవరి 17:**మెట్ పల్లి బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ నీ ఆదరిస్తున్న ప్రయాణి కులకు డిపో మేనేజర్ టి. దేవరాజ్ మర్యాద దినో త్సవ శు భకాంక్షలు తెలిపి ప్రయాణీకు లకు సీట్లు పంపిణీ చేశారు

# చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో బీఆర్ఎస్ రైతు మహా ధర్నా

**● మహా ధర్నాలో ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు**





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి17:** రైతులను రుణమాఫీ పేరిట మోసం చేసిండు. రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నాడు. కానీ పూర్తిగా రుణమాఫీ కాలేదు. నీకు నిజాయితీ ఉంటే.. నీ సొంతూరు కొండారెడ్డిపల్లెకు పోదాం.. కొడంగల్‌కు పోదాం.. రుణమాఫీ అయిందని చెప్తే రాజీనామా కాదు రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పాను. ఉలుకు పలుకు లేదు. రాష్ట్రంలో ఏ ఊరికైనా సరే.. డేట్, ప్లేస్, టైమ్ నీ ఇష్టం.. నువ్వు కాకపోతే నీ మంత్రులను పంపించు. వంద శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే మొత్తం బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేసి పోతాం. చారానా రుణమాఫీ కూడా కాలేదు. కానీ ఇవాళ డిల్లీకి పోయి రుణమాఫీ చేసిన అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని కేటీఆర్ నిప్పులు చెరిగారు.కేసీఆర్ మీకు బిచ్చమేసినట్టు రైతుబంధు కింద రూ. 10 వేలు ఇస్తుండు.. నన్ను గెలిపిస్తే రూ. 15 వేలు ఇస్తానని అన్నాడు. ఏడాది దాటిపోయింది.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎన్నికలప్పుడు రూ. 7600 కోట్లు రైతుబంధు వేసేందుకు మేం సిద్ధమైతే ఈసీకి ఉత్తరం రాసిండు రేవంత్ రెడ్డి. ఈ టైమ్‌లో వేస్తే కేసీఆర్‌కు ఓట్లు వేస్తారని చెబితే మోదీ ప్రభుత్వం ఆపింది. ఎన్నికలు అయిపోయాక రైతులను ఇబ్బంది పెట్టిండు.కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు రైతుబంధు పడుతుండే.. ఇప్పుడు ఓట్లప్పుడు పడుతున్నాయి. కేసీఆర్ జమ చేసిన రూ. 7600 కోట్లను పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లప్పుడు వేసిండు. వానాకాలం పంటకు రైతుబంధు ఇవ్వలేదు. అందుకే ఇవాళ ధర్నా పెట్టాం. ఎందుకంటే.. ఇది ప్రారంభం మాత్రమే... రాష్ట్రమంతా ధర్నాలు పెడుతాం. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 15 వేలు ఇవ్వాలి రైతుభరోసా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. వానాకాలం రైతుబంధును ఎగ్గొట్టిండు.. దాన్ని కూడా విడిచి పెట్టొద్దు అని కేటీఆర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు కౌసిక్ రెడ్డి ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి, షంబిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, బాల్క సుమన్, మహేష్ రెడ్డి, అంజయ్య యాదవ్, మెతుకు ఆనంద్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ , కార్తీక్ రెడ్డి, మాజీ జడ్పిటిసి అవినాష్ రెడ్డి, మాజీ జడ్పి టిసిలు, మాజీ ఎంపిపి లు ఎంపిటిసి లు, సర్పంచులు మునిసిపల్ చైర్మన్లు, కౌన్సిలర్స్, మండల్ పార్టీ ప్రెసిడెంట్లు మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో మాఘ మాసం సంకష్టహర చతుర్థి పూజ వేడుకలు

**● ముఖ్య అతిథులుగా హాజరైన షాద్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి రమేష్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి17:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం 20వ వార్డు వినాయక గంజ్ లోని గణేష్ దేవాలయం లో పట్టణ సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం మాఘ మాస సంకష్ట హర చతుర్థి పూజలు చేసినారు. ఇట్టి పూజ కార్యక్రమంలో ముఖ్య అతితులుగా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా గత 11 సంవత్సరాలుగా సంకష్టహర చతుర్థి పూజలు చేయిస్తున్న మలగారి సత్యనారాయణ ను షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బండారి రమేష్ అభినందించారు. 28 వ వార్డ్ గాంధీ నగర్ కాలనీ బి ఆర్ ఎస్ నాయకులు అభిలాష్, శేరి శ్రీనివాస్ రెడ్డి, అమరలింగేశ్వర ప్రవీణ్, సంగమేష్, శేఖర్ రెడ్డి దంపతులు,శ్రీధర్,రవి,కత్తి శేఖర్ అప్ప, గోపాల్, బిక్కుమల్ల శ్రీకాంత్ దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహొటి, మహావీర్, భరత్ ఆలయ పూజారి పండిట్ విష్ణుశర్మ, మహిళలు పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి17:** ఈ రోజు గుడిమల్కపూర్ మార్కెట్ యార్డు నందు నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హజరయ్యారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ...నాలుగు సంవత్సరాల తరువాత పాలక మండలిని నియమించడమే కాకుండా చైర్మన్, వైస్ చైర్మన్ గా బీసీ బిడ్డలను నియమించడం హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు. మార్కెట్ కు వచ్చే పేద రైతులకు మార్కెట్ కమిటీ సొంత లాభాలతో మధ్యాహ్నం భోజనం కల్పించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య, మక్తల్ శాసన సభ్యులు వాకాటి శ్రీహరి, లైబ్రరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని తరలించవద్దు: అదనపు కలెక్టర్‌కు విజ్ఞప్తి.!




**తొలి అక్షరం/గోదావరిఖని: జనవరి 17:** గోదావరిఖనిలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు గల భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం గాని తరలించడం గాని చేయవద్దని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ కి విజ్ఞప్తి చేశారు. రామగుండం ప్రాంత అభివృద్ధికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం వ్యతిరేకం కాదని, అభివృద్ధి పేరిట అంబేద్కర్ విగ్రహాన్ని కొందరు కార్పొరేషన్ అధికారులు తొలగించే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే విగ్రహం తరలించకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ రామన్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తిట్ల రమేష్ బాబు, డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో పోటీ చేసేందుకు సగరులు సమాయత్తం కావాలి

**● మెదక్ జిల్లా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర పిలుపు**



**తొలి అక్షరం/పాపన్నపేట, జనవరి 17:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు సగరులు సమాయత్తం కావాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా సగర సంఘం కార్యవర్గ విస్తరణ సమావేశం శుక్రవారం ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం సమీపంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు సంధిలా సాయిలు సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శేఖర్ సగర మాట్లాడుతూ రాజకీయంగా ముందడుగు వేయనంత కాలం ఆర్థికంగా వెనుకబాటుకు లోనవుతూనే ఉంటామని తెలిపారు. రాజకీయంలో మొదటి అడుగు స్థానిక సంస్థల ఎన్నికలేనని, సగరులు ఉన్న ప్రతి గ్రామంలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసిలుగా, కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా తప్పకుండా పోటీ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు సగరులు ఉన్న గ్రామాలలో సగరులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు అవకాశం కల్పించే పార్టీలకే భవిష్యత్తులో తమ మద్దతు ఉంటుందని, తమను విస్మరించే పార్టీలను భవిష్యత్తులో ఓడించడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. జిల్లాలో 21 మంది తో కార్యవర్గ విస్తరణ చేపట్టారు. అనంతరం సగర సంఘం రాష్ట్ర కమిటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాత్రేయ , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లు బంగారి ఆంజనేయులు , రవి , జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ , కోశాధికారి ధ్యాప బాలకిషన్ , జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రామారపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు భారతీయ సంస్కృతిని అందించడమే లక్ష్యం...

**● ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్..**

**తొలిఅక్షరం/నెల్లికుదురు,జనవరి 17:** భవిష్యత్ తరాలకు భారతీయ సంస్కృతిని అందించడమే లక్ష్యం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆన్నారు.శుక్రవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోనీ యశోద గార్డెన్లో జరిగిన కళాకారులను ప్రోత్సహించే దిశలో చిన్న జీయర్ స్వామి ఆదేశానుసారం,మానుకోట వికాస తరంగిణి నేతృత్వంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ముఖ్య మురళి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ,కనుమ రుగైపోతున్న మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పదిలంగా ఉంచేలా మనకు ఉన్న సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పేలా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి ఈ నెల30 వ తేదిన హనుమకొండ లో జరిగే శోభాయాత్రలో కళాకారులను కళారూపాలను ప్రోత్సహించే చిన్న జీయర్ స్వామితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలు అలాంటి పల్లె సీమలో నివసించే ప్రాచీన జానపద కళాకారులను ప్రోత్సహిస్తే భవిష్యత్ తరాల వారికి కట్టుబొట్టు మన సంస్కృతి భక్తి భావాలు సాంప్రదాయాలను వారికి అందించ వచ్చాన్నారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన ప్రాచీన జానపద వచన కవి రచయిత బొమ్మిడి వినోద్ రెడ్డిని ఎమ్మెల్యే మురళి నాయక్ వికాస తరంగిణి సభ్యులు దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోడిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,వికాస తరంగిణి వరంగల్ హనుమకొండ విభాగం అధ్యక్షులు డాక్టర్ బచ్చు రాధాకృష్ణ, మానుకోట వికాస తరంగిణి సభ్యులు శ్రీలత, ఉమా ఓం నారాయణ ,ప్రాచీన జానపద కళాకారులు పాల్గొన్నారు.



# పెద్దవంగర ప్రజలకు శుద్ధ జలాన్ని అందిస్తాం

- విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతాం
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరి శ్రీను- చైతన్య



**తొలి అక్షరం/పెద్దవంగర, జనవరి 17:** మండల ప్రజలకు త్వరలోనే ఉచితంగా శుద్ధ జలాన్ని అందిస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరి శ్రీను- చైతన్య దంపతులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం తమ సొంత ఖర్చులతో బోరు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాటర్ ప్లాంట్ పనులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఉచితంగా శుద్ధ జలాన్ని అందిస్తామని చెప్పారు. గతంలో సైతం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు రూ. 80 వేల విలువచేసే ఆల్ ఇన్ వన్ లు, పరీక్ష సామాగ్రిని, ప్రత్యేక తరగతుల నిర్వహణలో సాయంత్రం స్నాక్ అందించినట్లు తెలిపారు. వీటితో పాటుగా త్వరలోనే 1000 మంది వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేస్తామన్నారు. మానవ సేవే మాధవ సేవ అని, తాము సంపాదించిన వార్షిక ఆదాయంలో కొంత మొత్తం పేద ప్రజల కోసం వెచ్చిస్తామన్నారు. విద్యార్థులకు, వృద్ధులకు, గ్రామ ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని, రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంకెపల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. సుంకరి శ్రీను- చైతన్య దంపతులు పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడం కోసం వారు ఎంచుకున్న లక్ష్యాలు, ఆశయాలు ఎంతో ఉన్నతమైనవని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలని, తమకు తోచిన స్థాయిలో ఇతరులకు సహాయం చేసే గుణం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బోనగిరి లింగమూర్తి, వెం సుంకరి అంజయ్య, సుంకరి ప్రశాంత్, కుటుంబ సభ్యులు సుంకరి నర్సమ్మ, యాకయ్య, శైలజ, చిలుక సరోజ, సంపత్, ఉడుగు జయమ్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తలారి మల్లేష్ ముదిరాజ్

- వైస్ చైర్మన్‌గా కావలి చంద్రశేఖర్ ముదిరాజ్
- నామినేటెడ్ పోస్టులలోనూ ముదిరాజులకు ప్రాధాన్యత కల్పించాలి
- కార్యక్రమంలో షాద్నగర్ తాలూకా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి17:** గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన తలారి మల్లేష్ ముదిరాజ్ ను మరియు వైస్ చైర్మన్ గా ఎన్నికైన కావలి చంద్రశేఖర్ ముదిరాజ్ ను షాద్నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా, స్పీకర్ గడ్డం ప్రసాద్ మరియు షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజు, ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లను అభినందిస్తూ రైతులకు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజు మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు పైలయ్య ముదిరాజ్, సభ్యులు అంచరాములు ముదిరాజ్ , చింతగూడెం అంజయ్య ముదిరాజ్, షాద్నగర్ తాలూకా యువత అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ ముదిరాజ్, యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్ ముదిరాజ్, మండల అధ్యక్షులు కుడుముల బాలరాజు ముదిరాజ్ , ముదిరాజు ఆర్గనైజింగ్ కమిటీ మానపాటి ప్రదీప్ కుమార్ ముదిరాజ్ మంగ భీమయ్య మంగ మధు చెక్కల బాలకృష్ణ, హైకోర్టు న్యాయవాది డివిల్ పాండు ముదిరాజ్, గుంటి శంకర్ ముదిరాజ్, గూడూర్ సురేష్ ముదిరాజ్,షాద్నగర్ ముదిరాజ్ సంఘం తరపున శాలువా పూలమాలతో బొకేలతో అభినందనలు తెలియజేశారు. అధ్యక్షులు మంగం వెంకటేష్ మాట్లాడుతూ గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ గా వైస్ చైర్మన్ గా ముదిరాజులకు పెద్దపీట వేసిన నాయకులకు ముదిరాజులు ఎప్పుడు రుణపడి ఉంటారని అత్యధిక జనాభా ఉన్న ముదిరాజు లకు స్థానిక ఎలక్షన్లలోను నామినేటెడ్ పోస్టులలోను ముదిరాజులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.



# అనారోగ్య సమస్యతో మృతి చెందిన ఔట్సోర్సింగ్ ఉద్యోగిని మందుల ఉమా

- మృతదేహానికి నివాళి అర్పించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్



**తొలి అక్షరం/మరిపెడ, జనవరి 17:** మహబూబాద్ జిల్లా మరిపెడ బంగ్లా మున్సిపాలిటీ MPDO కార్యాలయంలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగిని మందుల ఉమా (W/o శంకర్) అనారోగ్య సమస్యతో బాధపడుతూ గత కొన్ని రోజులుగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ దురదృష్టవశాత్తు మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మరిపెడ బంగ్లా పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ మృతురాలి నివాసానికి చేరుకొని వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామన్నారు వారి వెంట మాజీ కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అఫ్జల్ బోర గంగయ్య సయ్యద్ సర్వర్ అచ్చ శ్రీనివాస్ సయ్యద్ సాలిక్, ఎడెల్లి అఖిల్, కొర్ని సురేష్ లు పాల్గొని భౌతిక కాయానికి నివాళులు అర్పించడం జరిగింది.

# ఐడిసి చైర్మన్ మువ్వ, విజయబాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/బయ్యారం, జనవరి 17:** ఇల్లందు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయము నందు ఎమ్మెల్యే కోరం,కనకయ్య నేతృత్వంలో ఐడిసి చైర్మన్ మువ్వ, విజయ్ బాబు మాట్లాడుతూ కలవట్లు గాని పెద్ద పెద్ద మోరీలు కాలువలు మరమ్మత్తులు బయ్యారం చెరువులో పూడిక తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి పూడిక తీసే కార్యక్రమాలను కూడా చేపడతామని ఆయన అన్నారు . ఈ నియోజకవర్గం నుండి వివిధ మండలాల గ్రామస్తులు పెద్దల రాజకీయ నాయకులు అందరి సమక్షంలో ఈ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఇరిగేషన్ వాటికి సంబంధించిన ఎస్టిమేట్స్ మండలాల్లో ఉన్నటువంటి నీటిపారుదల ఇరిగేషన్ అధికారుల దగ్గర సమస్యలను తీసుకుపోవాలని చర్చించుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సనప, సోమేశ్ మండల నాయకులు బత్తిని, రామ్మూర్తి గౌడ్ మాజీ సర్పంచ్ పోలబోయిన, వెంకటేశ్వర్లు పూసం, రమేష్ లక్ష్మణరావు, పర్షిక,రాజు పస్తం,రవి ధారావత్,శీను కోక్కు, మురళి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొహిబిషన్ అండ్ ఎక్సైంజ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నాటు సారా కేంద్రాలపై విస్తృతమైన తనిఖీలు

**తొలి అక్షరం/నెక్కొండ, జనవరి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు వరంగల్ రూరల్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నెక్కొండ మండలం చెరువు ముందరితండా లో విస్తృతమైన దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో నాలుగు కేసులు నమోదు చేసి, ఒక ద్విచక్ర వాహనం, ఒక మొబైల్ ఫోన్ మరియు 30 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకోవడం జరిగింది. 2400 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ఈ దాడులలో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్, వరంగల్ అర్బన్ డిటిఎఫ్ మరియు నెక్కొండ పోలీస్ వారు పాల్గొనడం జరిగింది. నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2024 సంవత్సరంలో నాటు సారా పై 756 కేసులు నమోదు చేసి 611 మందిని అరెస్టు చేయడం జరిగింది. మొత్తం 5506 లీటర్ల నాటు సారాను, 11341 కేజీల నల్ల బెల్లం, 2030 కేజీల పటిక మరియు 123 లీటర్ల నాటు సారా రవాణా వాహనాలను స్వాధీనం చేసుకొని, 368 మందిని బైండోవర్ చేయడం జరిగింది. ఇందులో బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన 23 మంది నుండి 11,40,000 రూపాయలను జరిమానాగా వసూలు చేయడం జరిగింది. ఒకరిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగింది.**నాటు సారా నిర్మూలన కోసం ప్రత్యేక తనిఖీలు...**ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు నాటుసార నిర్మూలించడం కొరకు నెల రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించడం జరుగుతుంది. ఈ డ్రైవ్ లో భాగంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసు వారి సహకారంతో నాటు సారా తయారీ, రవాణా అమ్మకం మరియు ముడి సరుకుల అమ్మకం పై ఉక్కు పాదం మోపడం జరుగుతుంది.అదేవిధంగా నాటు సారా కు సంబంధించిన నేరాలలో పట్టుబడిన వారిని బైండోవర్లు చేసి తిరిగి అదే నేరానికి పాల్పడినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అయినప్పటికిని మార్పు రాని వారిపై పిడి చట్టం ప్రయోగించబడుతుంది.



# రాజీవ్ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి..



**తొలి అక్షరం/గోదావరిఖని: జనవరి 17:** రామగుండం బి పవర్ హౌస్ గడ్డ నుండి గోదావరిఖని, గంగానగర్ బ్రిడ్జి వరకు నిత్యం జరిగే ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రొడ్డు మధ్య పిలర్ల తో సహా ఫ్లైఓవర్ బ్రిడ్జి, ఇరు పక్కలా సర్వీస్ రోడ్లు నిర్మించాలని కోరుతూ రామగుండం కార్పొరేషన్ బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు, పద్మశాలి సేవా సంఘం నాయకులు, బిసిసెల్ అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట ఉద్యమ నాయకుడు వొల్లాల మల్లేశం శుక్రవారం పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్, రామగుండం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ కి వినతి-పత్రం అందజేశారు.

# కార్మికులను వేధించడం మానుకోవాలి: అంబటి నరేష్



**తొలి అక్షరం/గోదావరిఖని: జనవరి 17:** ఆర్ఎఫ్సిఎల్ లో పని చేస్తున్న డిస్పాచ్ సెక్షన్ కార్మికులను వేదిస్తున్న చౌదరి కాంట్రాక్టు కంపెనీ పై చర్యలు తీసుకోని అనైతికంగా కార్మికుల వేతనాల నుండి కట్ చేసిన జీతాలను తిరిగి వెంటనే చెల్లించాలని శుక్రవారం ఆర్ఎఫ్సిఎల్ యాజమాన్యాన్ని యూనియన్ నాయకులు అంబటి నరేష్ డిమాండ్ చేశారు. ఇటీవల ఆర్ఎఫ్సిఎల్ లో పని ఒత్తిడి మూలంగా అధిక బరువులు మోయడం వలన అనారోగ్యం బారిన పడి ఆపరేషన్ చేపించుకున్న తాడూరి శ్రీకాంత్ ను అంబటి నరేష్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థులను అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ కు యూనియన్ అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని నరేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిప్పని రాంకీ, పయ్యావుల శ్రీకాంత్, సారం సంజీవ్, బొమ్మరవేణి అనిల్, కనుకుంట్ల హరీష్, వెంగల శ్రీనివాస్, ముచ్చర్ల సతీష్ , బైర రాకేష్ పాల్గొన్నారు.


# ఓసిపి-3లో అంగరంగ వైభవంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట..

**తొలి అక్షరం/8 ఇంక్లైన్ కాలనీ:** ఈరోజు పెద్దపల్లి జిల్లా రామగుండం 2 పరిధిలోని ఓసిపి త్రీ ఘని ఆవరణ యందు నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ కనకదుర్గా దేవి ఆలయం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా మండల మహోత్సవం నిర్వహించారు. అమ్మవారి కలుశ పూజ, అభిషేకం, హోమం పూర్ణాహుతి, తీర్థ ప్రసాద పంపిణి మరియు ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన భక్తులను సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అర్జీ టు జి ఎం శ్రీమతి శ్రీ బి. వెంకటయ్య వనజ దంపతులు, ఎస్ ఓ టు జి ఎం శ్రీరాముడు, బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్. అసిస్టెంట్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శాంసన్, ఇంచార్జ్ మేనేజర్ పాండే, సేఫ్టీ ఆఫీసర్ పాపయ్య, ప్రాజెక్ట్ సెక్రటరీ మొటపలుకుల మహేందర్, సేఫ్టీ కమిటీ మెంబర్లు, మైన్స్ కమిటీ మెంబర్లు, సెక్షన్ హెచ్వోడీలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ Q న్యూస్ స్టాఫ్

**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, పీర్జాదిగూడ, జనవరి 17:** హైదరాబాద్ క్యూ న్యూస్ కార్యాలయంలో ప్రజా గొంతుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీమ్ Q న్యూస్ స్టాఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కి శాలువా కప్పి, తీన్మార్ మల్లన్న ఫోటో చిత్రపటాన్ని ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఈ రోజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన టీమ్ సభ్యులకు, మిత్రులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బండనాగారంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

- జనగామ జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా
- తెలంగాణ ద్రోహులు కల్వకుంట కుటుంబమే
- జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**తొలి అక్షరం/బచ్చన్నపేట జనవరి 18:** గ్రామాల అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బండనాగారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసింది తమ ప్రభుత్వం తెలిపారు. అభివృద్ధి పేరుతో లక్షల కోట్లు అప్పుగా తెచ్చి కల్వకుంట్ల కుటుంబాన్ని లాభపడిందని, తెలంగాణ ప్రజలకు ఎలాంటి ఉపయోగం జరగాలేదని పేర్కొన్నారు. జనగామ చేర్యాల ప్రాంత రైతుల కోసం తపస్ పల్లి కి దేవాదుల నీళ్లుతీసుకువస్తే గత ప్రభుత్వంలో తన అధికార బలంతో పక్క నియోజకవర్గానికి నీళ్లు మళ్లించిన వ్యక్తి హరీష్ రావు అని, ఇక్కడ ఉన్న స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కబ్జాలతో ఈ ప్రాంత రైతుల నోట్లో మట్టి కొట్టారని అన్నారు . జనగామ ప్రాంత అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నియోజవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని, తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక, జనగామ ఎమ్మెల్యే ప్రజల బాగోగులు చూడకుండా తన సొంత యూనివర్సిటీని కాపాడుకోవడానికి పాకలాడుతున్నారని పేర్కొన్నారు. కొమరవెల్లి దేవస్థాన డైరెక్టర్ విప్లవ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు,చల్లా సురేందర్ రెడ్డి, ఇజ్జగిరి శేఖర్, పరుశరాములు, గండి సురేష్, మసూద్, ఆరేళ్ల భాస్కర్, జంగిరి సామి, కనుకయ్య, ఆల్వాల ఎల్లయ్య, నిమ్మ కరుణాకర్ రెడ్డి, బందారపు క్రాంతి, గంగం బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.